పీజేపీ క్యాంప్‌లోనే కోర్టు సముదాయాన్ని ఏర్పాటు చేయాలి

- బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య

దీక్షలో పాల్గొని మాట్లాడుతున్న కుర్వ పల్లయ్య

గద్వాల, డిసెంబర్ 28 : పీజేపీ క్యాంప్ లోనే జిల్లా కోర్టు సముదా యాన్ని ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పీజేపీ క్యాంప్‌లో కోర్టు సముదా యాలను ఏర్పాటు చేయాలని గత 11రోజులుగా న్యాయవాదులు చేస్తున్న రిలే నిరాహార దీక్షకు బీఆర్ఎస్వీ కోఆర్డినేటర్ పల్లయ్యతోపాటు ఆ శాఖ నాయకులు సంఘీభావం తెలిపి దీక్షలో కూర్చున్నారు. అంతకు ముందు అంబేద్కర్ చౌక్ నుంచి దీక్షా శిబిరం వరకు విద్యార్థి విభాగం నాయకులు ర్యాలీగా వెళ్లారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పల్లయ్య మాట్లా డారు. జిల్లా కోర్టు సముదాయాన్ని పూడురు శివారులో స్థలాన్ని కేటాయిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం గద్వాల ప్రజలకు ఏ మాత్రం ఉపయోగం లేదన్నారు. పీజేపీ క్యాంప్ ఆవరణలోని స్థలం అందరికీ అనుకూల మైనదని తెలిపారు. కొంత మంది కుట్రదారులు కుట్రపూరిత ఆలో చన చేస్తూ పట్ట ణానికి దూరంగా గుట్టల్లో నిర్మించడానికి తలపెట్టడం మంచిది కాదన్నారు. న్యాయవా దులు, కక్షిదారులు, ప్రజలకు ఇది ఇబ్బందికరమన్నారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వంలోని జిల్లా నాయకులు తమ స్వార్థాన్ని విడనాడాలన్నారు. కలెక్టర్ ఉత్తర్వులు మార్చి పీజేపీ క్యాంప్‌లో కోర్టు నిర్మాణానికి సహకరించాలని కోరారు. దీక్షా కార్యక్రమంలో నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, మాజ్, మాధవ్, మత్తాలి, వీరేశ్, దివాకర్, కార్తీక్, సాయిచంద్, రామాంజనేయులు, నరేంద్ర, ఆయూష్, తవర్ మగ్బూల్, ముని మౌర్య, వెంక ట్రేశ్వరెడ్డి, పవన్ తోపాటు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

రామన్ ఐఐటీ టాలెంట్ టెస్ట్ ఫలితాలు విడుదల

రామన్ టాలెంట్ టెస్ట్ ఫలితాలను విడుదల చేస్తున్న నిర్వాహకులు

వనపర్తి టౌన్, డిసెంబర్ 28 : ఈ నెల 22వ తేదీన ఉమ్మడి మహా బూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా నిర్వ హించిన రామన్ ఐఐటీ టాలెంట్ టెస్ట్ ఫలితాలు శనివారం జిల్లాకేంద్రంలో రామన్ ఎడ్యుకేషన్ సొసైటీ నిర్వాహకులు విడుదల చేశారు. మొత్తం 3వేలకు పైగా విద్యార్థులు ఈ పరీక్షకు హాజరైనట్లు సొసైటీ జిల్లా డైరెక్టర్ తెలిపారు. 6 నుంచి 10వ తరగ తులకు నిర్వహించిన ఈ పరీక్షకు మొత్తం రూ.55వేల క్యాష్ అవార్డును సొసైటీ ప్రక టించినట్లు ఆయన చెప్పారు. ఇందులో ఒక్కొక్క విభాగంలో మొదటి బహుమతిగా రూ.5వేలు, ద్వితీయ బహుమతిగా రూ.3వేలు, తృతీయ బహుమతిగా రూ.2వేల చొప్పున అందజేయనున్నారు. జనవరి 4వ తేదీన బహుమతుల ప్రదానం ఉంటుందని తెలిపారు.

విజేతలు వీరే..

గద్వాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి గౌతమ్ ప్రథమ, కొత్త కోట పాఠశాలకు చెందిన శ్రీచందన ద్వితీయ, కొత్తకోట పాఠశాలకు చెందిన అరాఫత్ తృతీయ బహుమతులు గెలుచుకోగా ప్రోత్సాహక బహుమతులు శ్రేయ (వనపర్తి), లక్ష్మీప్రణీత (నాగర్‌కర్నూల్) గెలుచుకున్నారు.

9వ తరగతిలో ప్రథమ బహుమతి శృతి (వనపర్తి), ద్వితీయ బహుమతి సాహితీ (వనపర్తి), తృతీయ బహుమతి సాయి కౌశిక్ (నాగర్‌కర్నూల్) గెలు పొందగా ప్రోత్సాహక బహుమతులు సుధీర్ (నాగర్‌కర్నూల్) గెలుచుకున్నారు.

8వ తరగతిలో ప్రథమ బహుమతి భవేశ్ జయ్‌దీప్ (వనపర్తి), ద్వితీయ బహుమతి అభిరామ్‌యాదవ్ (వనపర్తి), తృతీయ బహుమతి నిఖిల్‌కుమార్ (వనపర్తి) గెలు పొందగా, ప్రోత్సాహక బహుమతి శాన్వి (వనపర్తి) గెలు చుకున్నది.

7వ తరగతిలో ప్రథమ బహుమతి మోక్షేష్‌రెడ్డి (ఆత్మకూర్), ద్వితీయ బహుమతి జీవిక (వనపర్తి), తృతీయ బహుమతి శ్లోక (నాగర్‌కర్నూల్) గెలు పొందగా, ప్రోత్సాహక బహుమతి శ్రీనివాస్ (గద్వాల) గెలుచుకున్నారు.

6వ తరగతిలో ప్రథమ బహుమతి, ప్రణయ్ (వనపర్తి), ద్వితీయ ప్రజ్వల్ సాయి రెడ్డి (మహబూబ్‌నగర్), తృతీయ బహుమతి కార్తీక్ (వనపర్తి) గెలుపొందగా, ప్రోత్సాహక బహుమతి గౌతమ్ నంద గెలు చుకున్నట్లు రామన్ ఎడ్యుకేషన్ సొసైటీ జిల్లా డైరెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో సాహితీ కళావేదిక జిల్లా అధ్య క్షుడు పలుస శంకర్ గౌడ్, జీహెచ్ఎం సూర చంద్ర శేఖర్, చిత్ర, షఫి, రాజేంద్రాచారి పాల్గొన్నారు.

యాసంగి పంటలపై సస్యరక్షణ చర్యలు

బిజ్వారంలో వరిపంటను పరిశీలిస్తున్న డీఏవో సక్రియనాయక్

మల్దకల్, డిసెంబర్ 28 : మండలంలోని దాసరిపల్లి, ఉల్గెపల్లి, బిజ్వారం గ్రామాల్లో డీఏవో సక్రియా నాయక్ పర్యటించి వివిధ రకాల పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు ఇచ్చారు. రైతులు యాసంగి పంటలైన వరి, మొక్కజొన్న, వేరుశనగ పంటలను సాగుచేయగా ఈ పంటలను శనివారం డీఏవో క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ రైతులు వరి నాటు వేసిన వారంరో జులపాటు ఇంచుమందం మాత్రమే పొలంలో నీరు పెట్టాలన్నారు. ఎక్కువ నీళ్లు పెట్టడంవల్ల పిలకలు రావడం ఆలస్యమవుతుందన్నారు. అదే విధంగా మొక్కజొన్న పంటకు కత్తెర పురుగు ఆశించినట్లు గురించామని నివారణకు రైతులు ప్రొపినోపాస్ 2ఎంఎల్ లీటర్ నీటితో కలిపి పిచికారీ చేయాలని సూచించారు.కార్య క్రమంలో ఏవో రాజశేఖర్, ఏఈవో, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I, **MOHAMMAD ABDULNABI** S/o **MOHAMMAD ABDUL HAQUE**, R/o: 2-98, Kummari veedhi,Old Bazar,Wanaparthy, Wanaparthy Dist.T.G - 509103, here by state that my name was recorded in my **Passport bearing No.L5369705** is **MOHAMMED ABDUL NABI.** My actual and correct name is **MOHAMMAD ABDUL NABI.**

NT-MBNR

WANTED

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.

NT-338986-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లితిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

వైద్యసిబ్బంది సమయపాలన పాటించాలి

- రోగులకు మెరుగైన వైద్యం అందించాలి
- వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

వీపనగండ్ల/పాన్‌గల్, డిసెంబర్ 28 : వైద్య సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు మెరు గైన వైద్యం అందించి ప్రభుత్వ దవాఖానలపై ప్రజలకు నమ్మకం కలిగేవిధంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మండలకేంద్రంలోని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని శనివారం కలెక్టర్ తనిఖీ చేసి రిజిస్టర్లు పరిశీలించారు. రోజువారీ వస్తున్న ఓపీ నెంబర్ల సంఖ్య, డెలివరీలకు సంబంధించిన వివరాలు పరిశీలించారు. సమయపాలన పాటించి దవాఖానకు వచ్చే రోగులకు మానవత్వనీయ కోణంలో వైద్యమందించాలని సూచించారు. దవాఖానకు వచ్చే గర్భిణులకు ఎప్పటికప్పుడు టెస్టులు నిర్వహించి సకాలంగా మందుల పంపిణీ చేయడంతో బిడ్డ పెరుగుదలకు తీసుకోవాల్సిన సూచనలు, సలహాలను అందజేసి ప్రసవాల సంఖ్య పెంచాలని సూచించారు. వైద్యుల హాజరు, సమయపాలన వంటి అంశాలపై దృష్టి సాధించాలని జిల్లా వైద్యాధికారులకు సూచించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

వీపనగండ్ల మండలంలోని కల్వరాల గ్రామ శివారులో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొను గోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆదర్శ్ సురభి తనిఖీ చేశారు. నిర్ధేశించిన తేమ శాతం వచ్చిన వెంటనే ధాన్యం లోడింగ్ చేయాలని సూచించారు. తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని సకాలంలో లోడింగ్ చేసి రైతులకు ఇబ్బందులు ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. లోడింగ్ చేసిన ధాన్యం వివరాలను మిల్లుకు పంపిన వెంటనే వాట్సాప్ ద్వారా ట్రక్ షీట్ తెప్పించుకొని వెంటనే రైతుల ఖాతాలో డబ్బులు పడేవిధంగా ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ సక్రమంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం నిల్వ చేసిన రైతుల వివరాలను రిజిస్టర్‌లో పొందుపర్చాలని సూచించారు.

వీపనగండ్ల దవాఖానలో రిజిస్టర్లు పరిశీలిస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఇండ్ల సర్వే సకాలంలో పూర్తిచేయాలి

వీపనగండ్ల మండలకేంద్రంతోపాటు పాన్‌గల్ మండలంలోని అన్నారం తండా, కేతేపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వేను కలెక్టర్ ఆదర్శ్ సురభి పరిశీలించారు. విధుల్లో పాల్గొనకుండా అనధికారిక సెలవుల్లో ఉంటున్న పంచాయతీ కార్యదర్శులు, ఇతర సిబ్బందిపై సస్పెన్షన్ వేటు వేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ఎంపీడీవోలు, తాసీల్దార్ ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ప్రతి రోజూ పర్యవేక్షించాలని సూచించారు. సర్వే చేస్తున్న సిబ్బంది వద్ద తప్పకుండా ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన సర్వే జాబితా ఉండాలని తెలిపారు. విధులపై నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారికి ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేను సక్రమంగా నిర్వహిస్తూ నిర్ధేశించిన లక్ష్యాన్ని సకాలంలో పూర్తిచేయాలని సూచించారు. కార్యక్రమంలో తాసీల్దార్ సత్యనారాయణ రెడ్డి, ఎంపీడీవోలు శ్రీనివాస్, గోవందరావు పాల్గొన్నారు.

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

వనపర్తి టౌన్, డిసెంబర్ 28 : ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి తా త్కాల్దార్లు, ఎంపీడీవోలు, సర్వే చేస్తున్న సిబ్బందితో సర్వేను ఆషామాషిగా తీసు కోవద్దని నిజ మైన అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యే విధంగా సర్వే జరగాలని ఆదేశించారు. తప్పులు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సర్వే చేసే ముందు రోజు దర ఖాస్తుదారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం ఇంటి ఫొటో, అందులో ఉన్న మౌలిక వసతుల ఫొటోలు తీసు కోవాలని, కొత్తగా ఇల్లు నిర్మిం చుకోనున్న ఖాళీస్థలం ఫొటో తీసు కొని జియో ట్యాగింగ్ చేయాలని సూచించారు. సొంత స్థలం కాకుండా ప్రభుత్వ స్థలం చూపిస్తే అంగీకరిం చుదని, సర్వే నాణ్యవంతంగా ఉండాలని ఆదేశించారు. సర్వే సకాలంలో పూర్తిచేయాలని, సర్వే చేయకుండా ఉండే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిసెంబర్ 27 నాటికి వనపర్తి జిల్లాలో 84,141 దర ఖాస్తులు పూర్తిచేసినట్లు చెప్పారు. సమావేశంలో జెడ్పీ సీఈవో యాదయ్య, డీపీవో సురేశ్, హౌసింగ్ డీఈ విదోబా ఉన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల బైక్ ర్యాలీ

వనపర్తి టౌన్, డిసెంబర్ 28 : సమగ్ర శిక్షా ఉద్యోగులు శనివారం బైక్ ర్యాలీ నిర్వ హించారు. ముందుగా నల్ల చెరువు జమ్మిచెట్టు నుంచి పట్టణ పురవీధుల గుండా ధర్నా చౌక్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం అధ్య క్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ 22రోజులుగా సమగ్ర శిక్షా ఉద్యోగులు దీక్షలు చేపడు తున్నారని , ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వం ఉద్యోగులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం నాయకులు శ్రీధర్, బాల వర్ధన్, లోహిత, జనజ్వాల, గంధం నాగరాజు పాల్గొన్నారు.

గద్వాలలో సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులు

కొనసాగుతున్న ఎస్ఎస్ఏ ఉద్యోగుల నిరసన

గద్వాల టౌన్, డిసెంబర్ 28 : జిల్లా కేంద్రంలోని స్మృతి వనం ఎదుట తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయడంతో పాటు వివిధ డిమాండ్లను నెరవేర్చాలని ఎస్ఎస్ఏ ఉద్యోగులు చేపట్టిన సమ్మె శనివారం నాటికి 19వ రోజుకు చేరుకున్నది. సమ్మెకు వివిధ పాఠశాలల ప్రధా నోపాధ్యా యులు, ఉపాధ్యాయులు మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా

బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

వారు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్న సుప్రీం తీర్పును ప్రభుత్వాలు గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వానికి పూర్తి అధికారులు ఉన్న ఎందుకు సమస్యలు పట్టించుకోవడం లేదో చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఉసేనప్ప, గోపాల్, పణీత, మురళి, సమీ, శ్రీధర్, రామాంజ నేయులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

గద్వాల అర్బన్, డిసెంబర్ 28 : వైద్య శాఖలో పనిచేస్తున్న 104 ఉద్యో గుల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ, 104ఉ ద్యో గుల సంఘం జిల్లా అధ్యక్షుడు బీచుపల్లి డిమాండ్ చేశారు. ఈ ఏడాది ఆరునెలల వేతనాలు ప్రభుత్వం విడుదల చేయకపోతే కుటుంబం ఎలా గడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. డిసెంబర్ 4వ తేదీన జీవో ఆర్టీ 706 విడుదల చేస్తూ ప్రభుత్వం నిదులు విడుదల చేసిందని, అయిన ఇప్పటివరకు ఉద్యోగులకు వేతనాలు చెల్లిం చలేదన్నారు. మెడికల్ కాలేజీల్లో సర్దుబాటు చేస్తామని చెప్పి ప్రభుత్వం ఇప్పటి వరకు చర్యలు తీసు కోలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.12.56కోట్ల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఉప్పేరు నర్సింహ, కార్యదర్శి అతిక్, ఉ పాధ్య క్షులు ఆంజ నేయులు, కోశా ధికారి చందు, సహాయ కార్యదర్శి నాగన్న, శేఖర్, నర్సింహ, చాంద్ పాషా, బాలచంద్రుడు, రవి, ఆంజనేయులు, నారాయణ, శ్రీహరి, మణికంఠ పాల్గొన్నారు.

అందనున్న రేషన్ బియ్యం

- తెరచుకున్న ఈపాస్ అప్షన్

గట్టు, డిసెంబర్ 28 : రేషన్‌దారులకు ఈనెల 29వ తేదీ వరకు రేష న్ బియ్యం అందనున్నాయి. రేషన్ బియ్యం అందించడానికి ఈపాస్ ఆప్షన్‌ను శనివారం తెరచారు. దీంతో రేషన్ పొందని రేషన్ దారులకు బియ్యం పొంద డానికి మార్గం సుగమమైంది. నిల్వలు ఉన్నా డీలర్లకు కూడా ఉపశమనం కలిగినట్లయ్యింది. ఇదిలా ఉండగా 'నెలా ఖరుతున్నా..అందని రేషన్ బియ్యం'శీర్షికతో 'నమస్తే తెలంగాణ' వెలు గులోకి తెచ్చిన సంగతి తెలిసిందే. తెలంగాణలో జోగులాంబ గద్వాల జిల్లాలో మాత్రమే ఈపాస్ ముగింపు గడు వు 29వ తేదీ వరకు ఇచ్చారు.

అదుపుతప్పి బొలేరో బోల్తా

అయిజ రూరల్, డిసెంబర్ 28 : మండలంలోని వెంకటా పురం గ్రామ సమీపంలో పత్తి లోడ్‌తో వెళ్తున్న బొలేరో వాహనం శనివారం అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. వడ్డేపల్లి మండలం జూలెకల్ గ్రామం నుంచి రాయచూర్‌కు పత్తి తీసు కొని వెళ్తుండగా ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి బోల్తా పడింది. ఇందులో డ్రైవర్ సుర క్షితంగా బయటపడ్డాడు.

సారా పట్టివేత

వనపర్తి టౌన్, డిసెంబర్ 28 : మండలంలోని చిట్యాల గ్రామ సమీపంలో 10లీటర్ల సారాను పట్టుకొని వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై సంధ్యారాణి తెలిపారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు ఆదేశాల మేరకు శనివారం చిట్యాల గ్రామ సమీపంలో తనిఖీలు నిర్వహిస్తుండగా పడమటి తండాకు చెందిన కేతావత్ దీప్లా సారా తన వాహనంపై తరలిస్తుండగా అను మానం వచ్చి అతనిని అదుపులోకి తీసుకొని తన వద్ద ఉన్న 10 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సారా తరలిస్తున్న కేతావత్ దీప్లాపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. సారా తయారు చేసినా, విక్రయించినా వారిపై కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ ఎస్సై హెచ్చరించారు.

కారు ఆటో ఢీ : నలుగురికి గాయాలు

అలంపూర్ చౌరస్తా, డిసెంబర్ 28 : కారు, ఆటో ఢీకొన్న ప్రమాదంలో నలుగురికి గాయా లైన ఘటన ఉండవెల్లి మండలకేంద్రంలో శనివారం సాయంత్రం చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం చిన్న ఆముదాలపాడు గ్రామానికి చెందిన కొందరు కర్నూల్ జిల్లా తాండ్రపాడు ఆల్కహాల్ కంపెనీలో విధులు పూర్తి చేసుకొని ఆటోలో ఆరుగురు స్వగ్రామానికి వస్తుండగా ఉండవెల్లి వీర్ కాలనీ సమీపంలో బైరాపురం గ్రామానికి చెందిన కారు, ఆటో ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న శ్రీరా ములు, దేవ రెడ్డి, నారాయణరెడ్డి, సుధాకర్‌కు గాయాలు అయ్యాయని స్థానికులు తెలిపారు.

ఉపాధి పనులపై సోషల్ ఆడిట్

పాన్‌గల్, డిసెంబర్ 28: మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం వివిధ గ్రామాల్లో ఉపాధి హామీ పనులపై డీఆర్‌డీవో ఉమాదేవి ఆధ్వర్యంలో 14వ విడుత సోషల్ ఆడిట్ నిర్వ హించారు. ఏప్రిల్ 2023 నుంచి 31 మార్చి 2024 వరకు నిర్వ హించిన రూ.188.21ల క్షలకు సంబం ధించిన పనులు, చేప ట్టిన ఖర్చులపై ప్రజావేదికలో చర్చించారు. అభ్యంతరాలను నమోదు చేసుకున్నారు. సమావేశంలో ఎంపీడీవో గోపా ల్‌రావు, సోషల్ ఆడిట్ అధికారులు రహీం, సత్యనారాయణ, బాలునాయక్, హరిత, కుర్మయ్య, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ధరూర్ మండలంలో..

ధరూర్, డిసెంబర్ 28 : ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో శనివారం సామాజిక తని ఖీలు నిర్వ హించారు. గ్రామ పంచాయ తీల్లో చేపట్టిన పనులు, బిల్లులు, ఖర్చు చేసిన నిధుల వివరాలకు సంబంధించిన రికార్డులను ఆఫీసర్లు తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో మంజుల, సామాజిక తనిఖీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టీఏలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే త్వరగా పూర్తిచేయాలి

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి టౌన్, డిసెంబర్ 28 : ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో తప్పులు లేకుండా చూసు కోవాలని, సర్వేను త్వరగా పూర్తి చే యాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. శనివారం వనపర్తి మండలంలోని కిష్ట గిరి , పెద్దగూడెం తండాలో జరు గుతున్న ఇండ్ల సర్వేను తనిఖీ చేశారు. ఒక్కో సర్వేయర్ రోజుకు కనీసం 30ఇండ్లు పూర్తిచేయాలని, ఆన్ లైన్‌లో డేటా నింపేటప్పుడు తప్పులు చేయవద్దని సిబ్బందిని సూచించారు. సర్వే చేసేటప్పుడు కుటుంబ సభ్యుల వివరాలు ఏమైనా తప్పులు ఉంటే సరిచే యాలని చెప్పారు. యాప్‌లో ఏమైనా సాంకేతిక సమస్యలు ఉంటే ఉన్న తాధికారులకు తెలియ జేయాలని సూచించారు.

కొత్త వార్డు ఆఫీసర్లకు సర్వేపై శిక్షణ

కొత్తగా నియామకం అయిన వార్డు ఆఫీసర్లకు కలెక్ట రేట్‌లో అదనపు కలెక్టర్ సమ క్షంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సిబ్బందికి ఇందిరమ్మ ఇండ్ల సర్వే, ప్రాపర్టీ టాక్స్ వసూ ళ్లపైశిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఈడీఎం విజయ్, ఆర్వో అనిల్, కరు ణాకర్ పాల్గొన్నారు.

చెరువుల నుంచి నీటి విడుదల

గట్టు, డిసెంబర్ 28 : గట్టు, సల్కాపురం చెరు వు తూంలు తెరిచి నీటిని శనివారం విడుదల చేశారు. ఐబీ వర్క్ ఇన్ స్పెక్టర్ మల్లికార్జున్ ఆధ్వర్యంలో చెరు వు ఆయకట్టు రైతుల ఆధ్వర్యంలో నీటిని వదిలారు. అంతకుముందు తూంల వద్ద పూజలు చేశారు. ఇదిలా ఉండగా గట్టు చెరువు కింద 253ఎకరాల ఆయకట్టు ఉండగా, సల్కాపురం చెరువు కింద 160ఎకరాల ఆయకట్టు ఉంది. ఈ చెరువుల కింద ఇదివరకే రైతులు వరినారులు పోసుకున్నారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ క్యామ వెంకటేశ్, నాయకులు, ఆయకట్టు రైతులు మోహన్ గౌడ్‌రామకృష్ణారెడ్డి, హన్మం తరెడ్డి, శ్రీనాథ్, రంగ

సల్కాపురం చెరువు నుంచి నీటిని విడుదల చేస్తున్న ఐబీ అధికారులు, ఆయకట్టు రైతులు

స్వామి, ఉప్పరి శ్రీనివాసులు, బజారి, రాజప్ప, లబ్బన్న, బొజ్జయ్య, తిమ్మయ్య పాల్గొన్నారు.

సర్వే ల్యాండ్ రికార్డ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

సర్వే ల్యాండ్ రికార్డ్ జిల్లా నూతన కమిటీ సభ్యులు

వనపర్తి టౌన్, డిసెంబర్ 28 : సర్వే ల్యాండ్ రికార్డ్ ఉద్యోగుల జిల్లా నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆశయ్య, ప్రధాన కార్యదర్శిగా భాస్కర్, కోశా ధికారిగా నవీన్, అసో సియేట్ ఉపాధ్యక్షులుగా ఆంజనేయులు, సహాయక అధ్యక్షులుగా వెంకటలక్ష్మి, చర ణ్‌కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సత్యనారాయణ, వికాస్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా వసంత, వీణారాణి, ప్రచార కార్యదర్శిగా మన్నెం కొండ, కార్యవర్గ సభ్యులుగా స్వాతి, శివయ్య, సలీం పాషాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక టీఎన్‌జీవోస్ యూనియన్ జిల్లా కార్యదర్శి రాజు, సర్వే శాఖ జోగులాంబ జోన్ ఎలక్షన్ ఆఫీసర్ రాఘవేందర్ సమక్షంలో నిర్వహించారు. కార్యక్రమంలో నూతన జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు గ్రీన్‌బోర్డుల బహూకరణ

కొత్త కోట, డిసెంబర్ 28: మండలంలోని రామానంతపురం ప్రభుత్వ పాఠశాలకు అదే గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు టీజీ.మహేశ్ రెండు గ్రీన్ బోర్డులను శనివారం బహూకరించారు. అదేవిధంగా పలు సేవ కార్యక్రమాల్లో కూడా పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రధా నోపాధ్యాయులు శేఖర్ గౌడ్, పెద్ది మహేశ్, కొత్తకాపు మహేశ్వర్ రెడ్డి, ఏపమోని రాములు, చిన్న విద్యార్థులు పాల్గొన్నారు.

కేజీబీవీని తనిఖీ చేసిన ఎంఈవో

ధరూరు, డిసెంబర్ 28 : మండలకేంద్రంలోని కేజీబీవీని ఎంఈవో రవీంద్రబాబు శనివారం తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు నాణ్య మైన భోజనం మెనూ ప్రకారం అంద జేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు ప్రాజెక్టర్ ద్వారా విద్యార్థులకు పాఠాలు బోధించారు. అలాగే ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధా నోపాధ్యా యులు యోగేందర్, ఉపాధ్యా యులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

విధులు సక్రమంగా నిర్వర్తించాలి

వడ్డేపల్లి, డిసెంబర్ 28 : మున్సిపాలిటీ కేంద్రంలోని ఐకేపీ ఎంవీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మండల స్థాయి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ల సమావేశం శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా బాలల పర్యవేక్షణ విభాగం అధికారి నర్సింహ, తాసీల్దార్ ప్రభాకర్ పాల్గొని కమిటీ విధులు –బాధ్యతల గురించి అవగాహన కల్పించారు. అన్ని గ్రామాల్లో ప్రత్యేక అవసరాల పిల్లలు, తల్లిదండ్రులు లేని పిల్లలను గుర్తించి బాల్య వివా హాలపై అవగాహన కల్పించాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల నిధులను జాగ్రత్తగా వాడుకోవాలన్నారు. కార్యక్రమంలో డీసీపీవో నర్సింహ, ఔట్ రిచ్ వర్కర్, ప్రకాశ్, కొంకల క్లస్టర్ జీహె ఎం అన్వర్ హుల్‌హాక్ హెచ్ఎం పుష్పలత, ఎంవీ ఫౌండేషన్ హని మిరెడ్డి, , ఏపీఎం మహేశ్, ఏపీ చైర్మన్ శశికళ, జానకమ్మ, లక్ష్మీదేవి, నాగమ్మ, సీసీలు పాల్గొన్నారు.

హక్కులు కాపాడడంలో పరిరక్షణ కమిటీది కీలకపాత్ర

గట్టు, డిసెంబర్ 28 : బాలల హక్కులు కాపాడడంలో బాలల హక్కుల పరిరక్షణ కమిటీ పాత్ర కీలకమని ఎంఈవో నల్లారెడ్డి అ